నేడు సృజన టెక్ ఫెస్ట్

మేడ్చల్, డిసెంబరు 20: సాంకేతిక విద్యా శాఖ ఆధ్వర్యంలో మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని గిర్మాపూర్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం సృజన టెక్ ఫెస్ట్ పేరుతో సాంకేతిక పోటీలను నిర్వహించనున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ అరుంధతి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న ఈ పోటీలకు మండల పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న పోటీలు ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతాయన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

మేడ్చల్,డిసెంబరు 20: శామీర్‌పేట మండల పరిధిలోని ఆలియాబాద్ గ్రామంలో గురువారం షాదాన్ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు మేనేజింగ్ డైరెక్టర్ నాజ్‌నిన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం జరుగుతుందన్నారు. బీపీ, షుగర్‌తో పాటు గర్భిణులు, చిన్నారులకు అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

వైకుంఠధామంలో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తాం..



పోచారం మున్సిపాలిటీ నారపల్లిలోని వైకుంఠధామంలోని సౌకర్యాలను పరిశీలిస్తున్న చైర్మన్ కొండల్‌రెడ్డి

ఘట్‌కేసర్,డిసెంబర్20: పోచారం మున్సిపాలిటీ నారపల్లిలోని వైకుంఠధామంలో మరిన్ని సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామని చైర్మన్ బి.కొండల్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన వైకుంఠధామాన్ని పరిశీలించారు.

అనంతరం కొండల్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే వైకుంఠధామంలో బోరు, మొక్కల పెంపకం,స్నానపు గదులు పురుషులకు, స్త్రీలకు వేర్వేరుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో వైకుంఠధామాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ నిధులు వెచ్చించి ప్రజలకు కావాల్సిన వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు చైర్మన్ పేర్కొన్నారు.

కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు అక్రం అలీ,బీఆర్ఎస్ నాయకులు ఎం.శ్రీనివాస్,నర్సింహ,స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మల్లారెడ్డికి ఆహ్వానం

100వ వారం జ్ఞానమాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావాలంటూ కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మొరుగు రవీందర్, ప్రధాన కార్యదర్శి దాయర శ్రీనివాస్ బుధవారం ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో కీసర సీతారామచంద్రస్వామి ఆలయ చైర్మన్ వెంకటేశ్,స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు. –కీసర, డిసెంబర్ 20

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

నాగారం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 20: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి సూచించారు. నాగారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలను బుధవారం చైర్మన్ సందర్శించి వాటర్‌ఫిల్టర్, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,తదితరులుపాల్గొన్నారు.

హరిచందనను కలిసిన మేయర్

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ హరిచందన దాసరిని బుధవారం పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లతో కలిసి నగర పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించి ఛాయ చిత్రాలతో రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను అందజేశారు. –పీర్జాదిగూడ

PUBLIC NOTICE

The General Public are hereby informed that KANDI MADHAVA, S/o. ANKAIAH, R/o. H.No.5-37, Allinagar, Jinnaram Chetlapotharam, Medchal-Malkajgiri District, Telangana State, have entered agreement of Sale on 18-10-2023 to purchase the Plot No.15 Part, (East side Portion), Admeasuring 105 Sq.yards or 87.78 Sq.Mtrs., in Sy.No.119, Situated at Gagillapur Village, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District,T.S., from Smt.VANGAPALLI LAXMI, W/o. V.SHIVA KUMAR, R/o. H.No.7-1/74, KCR Colony, Annaram, Gummadidala Mandal, Sanga Reddy District and I have already paid substantial amount towards part of sale consideration and intending to get the Sale Deed executed and registered on my name. It is therefore informed to all the who person/s have any objections, right, claim or interest over the above said property either directly or indirectly may intimate the same to the undersigned in writing within 10 days with all relevant documents in original, from the date of this notice. The claims or objections received after the expiry of the said period will not be entertained.

Date:- 21-12-2023
Place: Secunderabad.

Sd/- C.SAMUEL, BSc, LLB
Advocate.
R/o.H.No. 1-7-637,
Shastry Nagar, Ram Nagar,
Hyderabad-500020
Ph.No.9393031034.

'సఖి' సేవలను వినియోగించుకోవాలి

మేడ్చల్, డిసెంబరు 20: సఖి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సీడీపీవో ఉయశ్రీ, జెండర్ స్పెషలిస్టు వాసవీ సూచించారు. మేడ్చల్‌లో బుధవారం సీడీపీవో ఉదయ శ్రీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్ల ప్రాజెక్టు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు తమ హక్కుల గురించి తెలుసుకోవాలని, అబ్బాయిలతో అమ్మాయిలను సమానంగా చూడాలన్నారు.కార్యక్రమంలో సుకన్య సమృద్ధి యోజన, ప్రధాన మంత్రి ముద్ర యోజన, అటల్ పెన్షన్ యోజన, సాండ్ ఆఫ్ ఇండియా, బాల్య వివాహాలు, సఖి సర్వీసెస్, చైల్డ్ హెల్ప్‌లైన్, 100, 181,1098, 145 67 నంబర్లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహిళాసాధికారిత బృంద సభ్యుల తో పాటు అంగన్‌వాడీ సూపర్ వైజర్లు,అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పేద యువతి పెండ్లికి సాయం

జవహర్‌నగర్, డిసెంబర్ 20: జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని వికలాంగుల కాలనీకి చెందిన దివ్యాంగురాలైన సుగుణ కూతురు కౌసల్య వివాహానికి బుధవారం మేయర్ కావ్య రూ.5వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. అదేవిధంగా డిప్యూటీ మేయర్ దంపతులు రెడ్డిశెట్టి నాగరాణి శ్రీనివాస్, కౌసల్య పెండ్లికి పుస్తెమట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వెంకటేశ్, సవితగౌడ్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న మేయర్ కావ్య

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 20: ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పోచారం ఐటీసీ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఆలస్యంగా వెలుగు చూసింది. పోచారం ఐటీసీ ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి కథనం ప్రకారం..పోచారం ఐటీసీ పోలీస్‌స్టేషన్ పరిధి రాజీవ్ గృహకల్ప కాలనీలో భార్య, ఇద్దరుపిల్లలతో బేతిప్రభాకర్ నివాసం ఉంటూ నగరంలోని ఓ ప్రైవేట్ కంపెనీలో అకౌంటెంట్‌గా పని చేస్తున్నాడు. ఇటీవల అతను ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు.అప్పులు ఎక్కువ కావటంతో మానసికక్షోభకు గురై ఈనెల 16న డ్యూటీకి వెళ్తున్నట్లు చెప్పి తిరిగి ఇంటికి రాలేదు. ఈనెల 18 సాయంత్రం భార్య శ్రీలక్ష్మికి ఫోన్ చేసి పిల్లల గురించి ఆరా తీసి నేను ఇంటికి తిరిగి రావచ్చు లేదా రాకపోవచ్చు అని చెప్పి కాల్ చేసి కట్ చేసి స్విచ్ఛాఫ్ చేశాడు. దీంతో భయాందోళనకు గురైన అతని భార్య పోచారం ఐటీసీ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టిన పోలీసులు సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా నాగర్‌కర్నూల్ జిల్లా ఈగలపేటలో ఉన్నట్లు గుర్తించారు. ప్రత్యేక బృందాన్ని నియమించి తప్పిపోయిన వ్యక్తిని అడవిలో కనుగొన్నారు. అతని గురించి వెతకగా లోయలో శవం లభించినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దానకిశోర్‌కు సన్మానం

టీఎన్‌జీవో సంఘం రాష్ట్ర కన్వీనర్ ప్రభాకర్‌యాదవ్ ఆధ్వర్యంలో ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్‌ను బుధవారం ఉద్యోగులు కలిశారు.ఉద్యోగుల సమస్యలను వివరించారు. దానకిశోర్ సానుకూలంగా స్పందించారు.త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. అనంతరం మున్సిపల్ ఉద్యోగులు మొక్కను అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవో సంఘం నాయకులు పాల్గొన్నారు.–జవహర్‌నగర్

'అనురాగ్'లో డేటా సైన్స్‌పై అవగాహన

సదస్సులో పాల్గొన్న ప్రసాద్ తదితరులు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 20: డేటా సైన్స్‌పై అవగాహన కలిగిన ప్రతి ఒక్కరికి అత్యున్నతమైన ఉద్యోగాలు లభించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఎల్‌టీ మైండ్ ట్రీ సీనియర్ మేనేజర్ వోరుగండి ప్రసాద్ తెలిపారు. మండల పరిధి వెంకటాపూర్‌లోని అనురాగ్ యూనివర్సిటీలో డేటా సైన్స్ ఇన్ సైట్స్‌పై బుధవారం అవగాహన సదస్సు జరిగింది. ప్రతి విద్యార్థి అన్ని రంగాల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ సదస్సులో డేటా సైన్స్ ఉపయోగం, ఉద్యోగ అవకాశాలు, డేటా ఎనలాకిట్స్, డేటా విజువలైజేషన్‌ల ప్రాముఖ్యతను వివరించారు. ప్రొఫెసర్లు విజయకుమార్, శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థులుపాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

కీసర, డిసెంబర్ 20: కీసరలోని శ్రీ వరాల అయ్యప్ప ఆలయంలో గురుస్వాములు నల్ల బాల్‌రెడ్డి, మొరుగు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బుధవారం 18వ అయ్యప్ప మహాపడిపూజ మహోత్సవం ఘనంగా జరిగింది. అయ్యప్ప స్వామికి పంచామృతంతో అభిషేకాలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు.

పడిపూజలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు